గిరిజన హాస్టల్‌కు రోడ్డు నిర్మిస్తాం

- తుంగతుర్తి హాస్టల్ రోడ్డును పరిశీలించిన అధికారి

తుంగతుర్తి, జూన్ 26 : మండలంలోని గిరిజన సంక్షేమ హాస్టల్‌కు వెళ్లే దారి అధ్వాన్నంగా ఉందని బుధవారం 'నమస్తే తెలంగాణ'లో 'హాస్టల్‌కు దారేది?' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కథనాన్ని చూసి సంబంధిత జిల్లా అధికారి శంకర్‌ను హాస్టల్‌కు పంపారు. చిత్తడిగా మారిన రోడ్డును పరిశీలించిన అధికారి మాట్లాడుతూ సమస్య గురించి పూర్తి నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన సీసీ రోడ్డు నిర్మించి, వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ సాయిరాం ఉన్నారు.

హాస్టల్‌కు వెళ్లే రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ జిట్టా శ్యామ్ కుమార్

కోదాడలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

సూర్యాపేటలో ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

మత్తుతో జీవితం చిత్తు

- మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీలు
- హాజరైన సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్, ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్, ఎస్పీ

హుజూర్‌నగర్, జూన్ 26 : మత్తుతో జీవితం చిత్తవుతుందని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాల కేసులో ముద్దాయిగా ఉంటే జైలు నుంచి బయటకు రావడం కష్టమని, నేరం రుజువైతే కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కుడపు సైదులు, శంకర్ నాయక్ , షేక్ సైదా, ప్రిన్సిపాల్స్ భీమార్జునరెడ్డి, ప్రసాద్, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, పారాలీగల్ వాలంటీర్లు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి : ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : యువత గంజాయి, డ్రగ్స్, పొగాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆర్డీఓ సూర్యానారాయణ, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి, సీఐ రాము, రూరల్ సీఐ రజితారెడ్డి, డాక్టర్ జాస్తి సుబ్బారావు, డివిజన్ విద్యాధికారి సలీంషరీఫ్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, ఎస్ఐలు రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా డ్రగ్స్ రవాణా చేసే వారి వివరాలను పోలీస్ శాఖకు తెలపాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో డ్రగ్స్ ప్రోగ్రాం మిషన్ పరివర్తన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డీఎస్పీ రవికుమార్, డీఎం హెచ్‌ఓ కోటాచలం, డీఐఈఓ కృష్ణయ్య, ఎక్సైజ్ సూపరిండెంట్ లక్ష్మానాయక్, డీపీఆర్‌ఓ రమేశ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

- హుజూర్‌నగర్ రూరల్ : హుజూర్‌నగర్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు
- నేరేడుచర్ల : మండలంలో కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.
- చింతలపాలెం : మండల పరిధిలోని జువారీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు మాదక ద్రవ్యాలపై ఎస్ఐ సైదిరెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- నూతనకల్ : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. తుంగతుర్తి సీఐ శ్రీనివాస్‌నాయక్, ఎంఈఓ రాములునాయక్, ఎస్ఐ సైదులు, పారా లీగల్ వాలంటీర్ జయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.
- మోతె : మండల కేంద్రంలో వైద్యాధికారి నాగరాజు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ అమలమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మండల పారా లీగల్ వాలంటీర్ సంఘీభావంతో ర్యాలీ తీశారు. ఎస్ఐ రవీందర్ ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, వైద్యాధికారి స్రవంతి, ఏపీఎం అజయ్, గజ్జల ధర్మారెడ్డి, వరకాల అంజయ్య, ఒగ్గు ప్రవీణ్, దాసరి మట్టయ్య, మధుసూదన్‌రెడ్డి, పోలీస్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో ర్యాలీని నిర్వహిస్తున్న విద్యార్థులు

నూతనకల్ విద్యార్థులకు అవగహన కల్పిస్తున్న సీఐ శ్రీనువాస్‌నాయక్

పెన్‌పహాడ్ : ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ రవీందర్

హుజూర్‌నగర్ : కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా శ్రీనివాసుడి కల్యాణం

హుజూర్‌నగర్ , జూన్ 26 : పట్టణంలోని గోదా పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట ఉత్సవమూర్తులను అలంకరించి పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకట నారాయణ, కమిటీ సభ్యులు రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

గరిడేపల్లి, జూన్ 26 : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అయ్యప్ప ఆలయ 13వ వార్షికోత్సవాన్ని బుధవారం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, మామిడి తోరణాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర, నవగ్రహ, వాస్తు హోమం, మహా పూర్ణాహుతి, విశేష పుష్పాలంకరణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ అమరగాని బక్కయ్య, నారాయణమ్మ దంపతులు, ఆలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్యశర్మ, రామయ్యశర్మ, పవనకుమారశర్మ, ప్రణయ్‌శర్మ, అనికుమార్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కట్టవారిగూడెంలో.. కట్టవారిగూడెం గ్రామంలో గల సీతారామచంద్ర స్వామి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు రామయ్యశర్మ, దేవమంగళశర్మ, యోగేంద్రచార్యులు, రాజారాం, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కల్మల్‌చెర్వులో వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

గరిడేపల్లి, జూన్ 26 : మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ యడవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి, రమణారావు, అర్చకులు నర్సింహాచార్యులు, వినయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో వేంకటేశ్వరస్వామి కల్యాణానికి హాజరైన భక్తులు

అంకిత భావంతో పనిచేసిన వారికే గుర్తింపు

- ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటరమణ

శిక్షణ కార్యక్రమం ముగింపులో అంగన్‌వాడీ టీచర్లు

తుంగతుర్తి, జూన్ 26 : అంగన్‌వాడీ టీచర్లు అంకితభావంతో పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో బుధవారం పూర్వ మాధ్యమిక విద్య, మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగమ్మ, లక్ష్మి అనురాధ, స్వరూప, వాణి, శ్రీదేవి ఉన్నారు.

అంగన్‌వాడీల్లో సంపూర్ణ పౌష్టికాహారం : ఎంపీడీఓ

నాగారం, జూన్ 26 : అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందుతుందని ఎంపీడీఓ దారా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పస్తాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆయన చిన్నారుల ఎత్తు, బరువులు చూసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శివ, అంగన్‌వాడీ టీచర్ బి.మంజుల, కె.సుశీల, ఏఎన్ఎం లక్ష్మీబాయి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే అందించాలి : శ్రీను

అనంతగిరి, జూన్ 26 : ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్‌లో రైతులు పంట పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

NAME CHANGE
I, **VINJAMOORI SHIVAJI** S/O. VINJAMOORI LAKSHMAIAH (OLD NAME) R/o. H.No.6-6-136/305, SAI POOJA RESIDENCY, RAVINDRA NAGAR COLONY, NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. 508001, I HAVE CHANGED MY NAME AS **VINJAMURI SHIVAJI S/o. VINJAMURI LAXMAIAH (NEW NAME)**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: పర్వతపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

ప్రజాసమస్యలపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే

కోదాడ రూరల్, జూన్ 26 : అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన చివరి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులు తమ విభాగాల్లోని సమస్యలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. ఎంపీపీ మల్లెల రాణి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ, ఎంపీటీసీ కోటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సూర్యం, సభ్యుడు ఎస్‌కే ఉద్దండు, తాసీల్దార్ సాయిగౌడ్, ఎంపీడీఓ రామ్‌చందర్‌రావు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలో సర్వసభ్య సమావేశంతో పాటు పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండలంలోని బాపూజీ గ్రంథాలయాన్ని ప్రారంభించి, ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష, వైస్ ఎంపీపీ జనపనేని జానకి, ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇరు వర్గాలపై కేసు నమోదు

చింతలపాలెం, జూన్ 26 : మండల పరిధిలోని శోభనాద్రిగూడెం, పీక్లానాయక్ తండా గ్రామాలకు చెందిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదిరెడ్డి బుధవారం తెలిపారు. వివరాలు.. పాత శోభనాద్రిగూడెం గ్రామంలోని చెరువు మట్టిని కొంతమంది టిప్పర్లతో తరలిస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన దేశినేని రామారావు తన వర్గీయులతో కలిసి ఆపారు.

ఈ విషయం తెలుసుకున్న లకావత్ సైదులు అతడి వర్గీయులతో అక్కడకు చేరుకొని మట్టి తరలింపును ఆపిన విషయమై రామారావును నిలదీశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాదోపవాదనలు పెరిగి ఘర్షణకు దారి తీసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఈద్గా స్థల సర్వే అడ్డగింత

ఈద్గాకు కేటాయించిన స్థలంలో సర్వేని అడ్డుకుంటున్న ప్రజలు

నేరేడుచర్ల, జూన్ 26 : మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్ 633లో గల ప్రభుత్వ భూమిని ఈద్గాకు కేటాయించొద్దని బుధవారం అధికారులు చేపట్టిన సర్వేను పాత నేరేడుచర్ల, కమలానగర్ ప్రజలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ– కోదాడ ప్రధాన రోడ్డు వెంట పోలీస్ స్టేషన్, తాసీల్దార్ కార్యాలయాల సమీపంలో ఈద్గా కోసం ప్రభుత్వ భూమి కేటాయించి పట్టా కూడా ఇచ్చారని, ముస్లింలు పండుగలకు అక్కడే ప్రార్థనలు నిర్వహించుకుంటున్నారని నిరసనకారులు తెలిపారు. మళ్లీ 633 సర్వేలో ప్రభుత్వ భూమిని ఈద్గాకు కేటాయించడమేంటని, నిరుపేదలకు ఇండ్లు, ప్రభుత్వ పాఠశాల, కార్యాలయాల నిర్మాణానికి ఈ స్థలాన్ని ఇవ్వాలని వారు కోరారు. అనంతరం తాసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందించారు.

ప్రభుత్వ భవనాలకు స్థలం ఇచ్చిన దాతలకు సన్మానం

గరిడేపల్లి, జూన్ 26 : మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం స్థల వితరణ చేసిన దాతలకు బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పల్లెదవాఖాన నిర్మాణానికి స్థలం ఇచ్చిన కంభంపాటి గాంధీ– కోటి రత్నమ్మ, కంభంపాటి వెంకటరమణ– స్వప్న, కంభంపాటి శ్రీనివాస్– లక్ష్మీశైలజ దంపతులను అలాగే పశు వైద్యశాల నిర్మాణానికి స్థలమిచ్చిన కొలుల విద్యాసాగర్ – పద్మావతి, నున్నా సత్యనారాయణ – లక్ష్మీకాంతమ్మ దంపతులను గ్రామస్తులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ చేతుల మీదుగా జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వర్‌రావు, గ్రామస్తులు చెనగాని సాంబయ్య, నర్సింహారావు, రామయ్య, మాజీ సర్పంచ్‌లు ఆదూరి పద్మకోటయ్య, మాశెట్టి అంజయ్య, సీతారాములు, శ్రీనివాస్‌రెడ్డి, మేకల కనకారావు, రాజు, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా

జాతీయ రహదారిపై బోల్తా పడిన ట్రాక్టర్ ట్రాలీ

కోదాడ రూరల్, జూన్ 26 : ఎన్‌హెచ్ 65పై బుధవారం మట్టి ట్రాక్టర్ బోల్తాపడింది. దొరకుంట చెరువు నుంచి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి పట్టణ శివారులోని దుర్గాపురం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై బోల్తా కొట్టింది. ఆ సమయంలో వెనుక నుంచి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పిందని వాహనదారులు తెలిపారు. ఈ క్రమంలో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది. అక్రమంగా మట్టిని తరలించే క్రమంలో మితిమీరిన వేగం కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ అధికారి లత

సూర్యాపేట అర్బన్ జూన్ 26 : ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి కె.లత అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో బుధవారం 3నెలల ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రత్యేక శిక్షణ అందించి గ్రూప్–1,2తో పాటు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు, హుస్సేన్, ఉపాధ్యాయులు కృష్ణ ,ముసావర్ ఆలీ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నూతనకల్, జూన్ 26 : ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు అర్హుల నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, సూపరిండెంట్ రామకృష్ణ, లబ్ధిదారులు ఉన్నారు.

ఆయిల్‌పామ్‌తో మంచి దిగుబడి : హరీశ్

అర్వపల్లి, జూన్ 26 : ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్‌పామ్ తోటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీశ్ అన్నారు. మండల పరిధిలోని కోడూరు గ్రామంలో రైతు తోట గురువయ్య నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యం రాజు, రైతు తోట గురువయ్య, రమేశ్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మఠంపల్లి, జూన్ 26 : మండలంలోని మట్టపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప అనే యువకుడు స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చిమిర్యాలలో..

కోదాడ రూరల్ : మండల పరిధిలోని చిమిర్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన రావూరి రంగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు రవి, రాజేందర్ తల్లి లక్ష్మి చేతుల మీదుగా నోట్ పుస్తకాలు అందించారు. హెచ్ఎం కమలాకర్ రావు, ఉపాధ్యాయులు వీరయ్య, పద్మావతి, విజయకుమారి పాల్గొన్నారు.

హామీలు మరిచిన కాంగ్రెస్ : బీఆర్ఎస్

నూతనకల్, జూన్ 26 : అమలు కానీ హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు బత్తుల విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్లు పెంచుతామని చెప్పి ముఖం చాటేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు గడిచినా హామీల అమలుపై దృష్టి సారించకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై దృష్టి పెట్టారని మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు చిరంజీవి, రమేశ్, వీరమల్లు, శ్రీనివాస్, రాము, నగేశ్, సైదులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఇఫ్టూ ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఇఫ్టూ నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 26 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హమాలీ, భవన నిర్మాణ, కేజీబీవీ, మోడల్ స్కూల్, హాస్టల్ వర్కర్స్, గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇఫ్టూ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కామళ్ల నవీన్, గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు వి.నరసింహారావు, దేశోజు మధు, సామ నర్సిరెడ్డి, నాగెల్లి రాంనర్సయ్య, పచ్చిపాల లింగయ్య, తుర్క శ్రీను, నర్సింగరావు, మరికంటి ఉపేందర్, బర్పటి శ్రీను, తలకొప్పుల ఎల్లయ్య, చెర్కుపల్లి వీరయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

బొడ్రాయిబజార్, జూన్ 26 : నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి, అభ్యర్థులకు న్యాయం చేయాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. స్థానిక 60ఫీట్ల రోడ్డులో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, ధరావత్ రవి, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, వీరబోయిన లింగయ్య, సురేశ్, రవి, మధు, కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

బొడ్రాయిబజార్, జూన్ 26 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో బుధవారం లయన్స్ క్లబ్ సూర్యాపేట 51వ కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీగా వెంపటి శభరీనాథ్, కోశాధికారిగా మీలా వంశీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జె.జగన్మోహన్‌రెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి, మీలా మహదేవ్, సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, కక్కిరేణి శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వర్‌రావు, డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ గండూరి కృపాకర్, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవిందర్‌రెడ్డి, రం